


సామర్లకోట మీదుగా...
వందే భారత్ ఎక్స్‌ప్రెస్

ప్రజాశక్తి–సామర్లకోట రూరల్

గురువారం రాత్రి సామర్లకోట మీదుగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సూపర్‌ఫాస్టు రైలు సికింద్రాబాద్‌వైపు వెళ్లింది. ఈ నెల 15వ తేదీన ప్రధాని మోడీ వర్చువల్‌గా ఈ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించనున్న నేపథ్యంలో ట్రయల్ రన్‌గా చెన్నై నుండి వచ్చిన ఈ రైలు బుధవారం సామర్లకోట మీదుగా విశాఖపట్నం వెళ్లింది. తాజాగా డౌన్ లైన్ చెకింగ్‌లో భాగంగా గురువారం రాత్రి సామర్లకోట రైల్వే స్టేషన్‌మీదుగా విజయవాడ వైపు వెళ్లింది. రాత్రి 8.30 గంటలకు కాకినాడ జిల్లా తుని చేరుకున్న రైలు రాత్రి 9.23 నిమిషాలకు సామర్లకోట మీదుగా వెళ్లింది.



తాజా పందేలకు ఇంటి మేడపై సిద్ధం అవుతున్న పుంజు

బరులు సిద్ధం
పందేనికి పుంజులు రెడీ

ప్రజాశక్తి–సామర్లకోట రూరల్

మరో రెండు రోజుల్లో సంక్రాంతి వరుస పండుగల నేపథ్యంలో కోడి పందాలు నిర్వహణకు సన్నాహాలు జోరుగా జరుగుతున్నాయి. మండలంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే పందాలకు బరులు సిద్ధమవుతున్నాయి. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఇంటికి తెచ్చుకున్న తర్వాత వచ్చే సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో, సంబరాలు చేసుకుంటారు. వీటిలో భాగంగా అసాంఘికమైనా...అనేక ప్రాంతాల్లో కోడి పందేలు, గుండాటలు, జూదాలకు తెర తీస్తున్నారు. ప్రస్తుతం పోలీస్‌శాఖ కోడి పందాలు నివారించడానికి నిర్వాహకులు, కత్తులు కట్టేవారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. మరో వైపు సంక్రాంతి పండుగ మూడు రోజులు కోడిపందాల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని పలువురు కోరడం పరిపాటి అవుతోంది. గతంలో సంక్రాంతి పండుగ మూడు రోజులు కోడిపందాల నిర్వహణకు రాజకీయ నాయకుల జోక్యంతో చివరి నిమిషంలో అనుమతి ఇవ్వడం జరుగుతూ వస్తుంది. అదే పరిస్థితి ఈ ఏడాది జరుగుతుందనే నమ్మకంతో పందెం నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకుంటు న్నారు. ప్రధానంగా మండలంలోని వెట్లపాలెం, మేడపాడు, పనసపాడు, ఉండూరు గ్రామాల్లో పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కోడి గెలుస్తుందో, చట్టం గెలుస్తుందో వేచి చూడాల్సిందే.



గండేపల్లిలో తహశీల్దార్ చెన్నారావు సమక్షంలో బరిని తొలగించిన ఎస్ఐ గణేష్

పందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

-బరిని తొలగించిన ఎస్ఐ గణేష్

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలో గ్రామాల్లో కోడిపందాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం తప్పదని ఎస్ఐ వై.గణేష్ కుమార్, తహశీల్దార్ చెన్నారావు హెచ్చరించారు. మురారి శివారులో గుర్తుతెలియని వ్యక్తులు కోడిపందాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన బరులను గండేపల్లి తహశీల్దార్ సమక్షంలో గండేపల్లి ఎస్ఐ వై.గణేష్ కుమార్ ట్రాక్టర్ దున్నించారు. సంక్రాంతి పండుగకు గ్రామస్తులు ఎవరు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడ కుండా పండుగను కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని కోరారు. అసాం ఘిక కార్యక్రమాలకు పాల్పడ వద్దని సంబంధిత అధికారులు ఎన్ని అవగాహన సదస్సు నిర్వహించినా తీరు మారటం లేదన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాల్లైన పేకాట, గుండాట, కోడిపందాలు వంటి జూదాల జోలికి వెళితే వారిపై కఠిన చర్యలు తప్పవని తద్వారా కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురి చేసిన వారు అవుతారని వారు హెచ్చరించారు.



మైనేని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి ఐవి, యుటిఎఫ్ నాయకులు

ఉపాధ్యాయ ఉద్యమంలో
మైనేని కృషి మరువలేనిది

ప్రజాశక్తి - పెద్దాపురం

ఉపాధ్యాయ ఉద్యమంలో మైనేని వెంకటరత్నం చేసిన కృషి మరువలేనిదని ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో కాకినాడ జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు కెవివి నగేష్ అధ్యక్షతన యుటిఎఫ్ ఐక్య ఉపాధ్యాయ పత్రిక వ్యవస్థాపక ప్రధాన సంపాదకులు అమరజీవి బైనేని వెంకటరత్నం వర్ధంతి సందర్భంగా జరిగిన సాహిత్య సభలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. మైనేని తన కలం ద్వారా, పత్రిక ద్వారా ఉపాధ్యాయ ఉద్య మానికి ఎంతోమంది కార్యకర్తలను తీర్చిదిద్దారన్నారు. ఆయన స్ఫూర్తితో ఉపాధ్యాయులందరూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని ముందుకు నడిపించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన రావిశాస్త్రి సాహిత్య సారాంశాన్ని వివరించారు. ఆయన తన కథల్లో బడుగు జీవుల జీవన సమరంలో అన్ని అంశాలను ఆవిష్కరించారన్నారు. ప్రముఖ కవి, సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు వేమన పద్యాలను భావాత్మకంగా ఆయన వివరించారు. మైనేని వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కవితల పోటీల్లో విజేతలు ఆర్ డబ్ల్యుజెఎస్ కుమార్, ఉండవల్లి మూర్తి, చిలుకూరి శ్రీనివాసరావులకు బహుమతులు అందజేశారు. తొలుత మైనేని వెంకటరత్నం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా నాట్య మండలి కళాకారులు దారపురెడ్డి కృష్ణ, రొంగల వీర్రాజు, దారపురెడ్డి సత్యనారాయణ, అమృత, నమ్రత, కేదారి నాగుల బృందం అభ్యుదయ గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు అన్నే రాము, అసోసియేట్ అధ్యక్షులు ఐ.ప్రసాదరావు, నాగమణి, కోశాధికారి గణేశ్వరరావు, జిల్లా కార్య దర్శులు చంద్రశేఖర్, వీరబాబు, సూరిబాబు, నూకరాజు, ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ గిరిధర్ గోపాల్, యుటిఎఫ్ పెద్దాపురం మండల అధ్యక్ష కార్య దర్శులు సూర్యనారాయణ, శివ శంకర్, సీతారామారావు, ఎం నాగేశ్వరరావు, చంద్రశేఖర్, బి.అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

పైడా ఇంజనీరింగ్ కళాశాలల ప్రాంగణంలో పైడా క్రాంతి టు కే 23 పేరుతో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. గ్రామీణ వాతావరణాన్ని తలపించే విధంగా విద్యార్థులు కళాశాల క్రీడా ప్రాంగణంలో విభాగాల వారీ పల్లెలను రూపొందించారు. తాటాకు, కొబ్బరాకు పందిళ్లు, ఎడ్లబళ్ల ఊరేగింపు, కోడిపందాలు, ఉయ్యాల ఊగడం, బూరెలు, అరిసెలు పోకుండలు వంటి సంప్రాదయ పిండి వంటలు తయారు అందరికీ పంచారు. విద్యార్థులు కోలాటం నత్యాలు చేసి అలరించారు. ఈ సందర్భంగా సంబరాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అమలాపురం ఎంపి చింత అనురాధ మాట్లాడుతూ సాంకేతిక విజ్ఞానం ఎంత అభివద్ధి చెందినా దేశానికి పట్టుగొమ్మలైన గ్రామాలను మరిచిపోకుండా విద్యార్థులు సుందరంగా గ్రామీణ వాతావర ణాన్ని తలపించేలా సెట్టింగులతో చక్కగా రూపొందించారని ఆమె విద్యార్థు లను అభినందించారు. విద్యార్థులు పలు వేషధారణలతో భోగి మంటలు వెలిగించి కోలాటం నత్యాలు చేశారు. కార్యక్రమంలో పైడా కళాశాలల చైర్మన్ పైడా సత్యప్రసాద్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీరామ్, నిత్య శ్రీరామ్, డీన్ వీరభద్రరావు, ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్, డిడి రవీందర్ రెడ్డి, వివిధ విభాగాల హెచ్ ఓ డి లు, ఉపాధ్యాయులు రమేష్ పాల్గొన్నారు. **కరప** మండలం వేములవాడ గ్రామంలో పీపుల్స్, సేవ్, సర్వ్, హెల్ప్, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలు గురువారం ఎస్ఐ రామకృష్ణ ప్రారంభించారు. మూడు రోజులపాటు జరుగనున్న పోటీలలో వాలీబాల్, కబడ్డీ, పరుగు పందెం, స్పూన్‌అండ్ లెమన్, మ్యూజిక్ చైర్, బెలూన్స్ గేమ్, కో గేమ్, రంగవల్లి పోటీలు నిర్వహిస్తున్నట్టు ట్రస్ట్ చైర్మన్ పాట్నీడీ ప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో, సర్పంచ్, కమిడి మంంగాదేవి భీమశంకర్, కార్యదర్శి పినిశెట్టి వీరభద్రరావు, మహిళా పోలీస్ కసిరెడ్డి నవరత్నం, నక్క దుర్గారాజు, కోఆర్డినేటర్లు కొలగని అమ్మన్నా, రమేష్, పాల్గొన్నారు.



పైడా సంక్రాంతి సంబరాలలో ఎంపి అనురాధ



వేములవాడలో సంక్రాంతి క్రీడలు ప్రారంభిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

రూ.55 కోట్లతో 'రంగరాయ' అభివృద్ధి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రజల అవసరాలకు అనుగుణంగా రాష్ట్రం ప్రభుత్వం వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్య శ్రీలో అన్ని సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారని ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. కాకినాడ వైసీపీ కార్యాలయంలో గురువారం ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రంగరాయ కళాశాలకు 43 పీజీ సీట్లు కేటాయిస్తున్నారని, ఇందుకు సంబంధించిన పరికరాల ఏర్పాటు, తరగతి గదుల కోసం రూ.55 కోట్లు నిధులతో రంగరాయను మరింత అభివద్ధికి అధికారులతో చర్చించామన్నారు. 120 కోట్లు నిధులతో ఈఎస్ఐ ఆసుపత్రి పనులు జరుగుతున్నాయని ఎంపి గీత తెలిపారు. ఎంఎల్ఎ ద్వారంపూడి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అత్యధిక కార్మికులు కాకినాడలోనే ఉన్నారని, ఈఎస్ఐ నిర్మాణం పూర్తవడం ఆనందంగా ఉంద న్నారు. నాడు నేడు పనుల్లో భాగంగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిని అభివద్ధి చేయనున్నట్టు తెలిపారు.



డిటిఓ శ్రీనివాసులకు వినతిపత్రం సమర్పిస్తున్న ఏ.పీ.ఆర్. పి. ఏ బృందం

పెన్షనర్ల సమస్యలపై వినతి

- సానుకూలంగా స్పందించిన జిల్లా ఖజానా అధికారి ఎన్.శ్రీనివాసులు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లాలో పెన్షనర్ల సమస్యలపై ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఏ.పీ.ఆర్.పి.ఏ) బృందం గురువారం జిల్లా ఖజానా అధికారి ఎన్.శ్రీనివాసులును కలిసి విన్నవించగా సానుకూలంగా స్పందించారని జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏజీ కార్యాలయం నుంచి వచ్చిన పెన్షనర్ల పిపిఓ లను సంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయాలకు పంపించడంలో జరుగుతున్న జాప్యం నివారించాలని కోరారు. అలాగే కాకినాడ జిల్లాలో కొన్ని సబ్ ట్రెజరీ లలో కొంతమంది సిబ్బంది పెన్షనర్లకు రావలసిన పెన్షన్ బకాయిలు చెల్లించే సందర్భంలో అవినీతికి పాల్పడుతున్నారని జిల్లా ఖజానాధికారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై డిటిఓ శ్రీనివాసులు స్పందిస్తూ డిసెంబర్ నెల ఆఖరి వరకు ఉన్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించామని, జనవరి నుంచి ప్రతి సబ్ ట్రెజరీ పరిధిలో సమస్యలు సకాలంలో పరిష్కరించాలని తగు సూచనలు జారీ చేశామని తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదుర్కొంటే ప్రత్యక్షంగా తమ దృష్టికి తీసుకురావాలని డిటిఓ తెలియజేశారు. ఎక్కడైనా ఎవరైనా పెన్షనర్లు కు తమకు రావలసిన బకాయిలు చెల్లించడంలో జాప్యం జరిగిన వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎ.పి.ఆర్.పి.ఎ కోశాధికారి సిహెచ్. సత్యనారాయణరాజు, జిల్లా సహాధ్యక్షులు జోగ అప్పారావు, పి. మోహనమురళి తదితరులు డిటిఓ ను కలిసిన వారిలో ఉన్నారు.

ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేయాలి

- గర్భిణులు రక్తహీనత అధిగమించేలా చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ ప్రాధాన్యాతాంశాలపై సిఎస్ సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి - కాకినాడ

వైద్య ఆరోగ్య శాఖాపరంగా అభివృద్ధి లక్ష్యంతో పురోగమించాలని, జిల్లాలో గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నపిల్లలలో రక్తహీనత లోపాన్ని అధిగమిం చేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాకినాడ కలెక్టరేట్ కలెక్టర్ కృతికా శుక్లా జెసి ఎస్.ఇలాక్కియ వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు బలోపేతం, వైద్య శాఖలో ఖాళీలు భర్తీ, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి విద్యార్థుల హాజరు, రక్తహీనత పరీక్షలు, బాల్యవివాహాలు, విద్యా శాఖకు సంబంధించి రెండో దశ నాడు–నేడు పనుల పురోగతి, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి ఉపాధి హామీ పథకం, అమత్ సరోవర్ పనులు, జగనన్న స్వచ్ఛ సంకల్పం తదితర ఇతర ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై సీఎస్ జవహర్ రెడ్డి కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారులకు నూరు శాతం రక్తహీనత పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇందుకు అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయంతో పని చేయాలన్నారు. రిస్క్ ఉన్న గర్భిణులను ముందుగానే గుర్తించి, తగిన వైద్య సదుపాయాలు కల్పిం చాలని ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని, జగ నన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులకు సూచించారు. సమావేశంలో సీపీవో పి.త్రినాథ్, డిఆర్‌డిఎ పీడీ కె శ్రీరమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్ట్ర్ ఎం.శాంతిప్రభ, డీపీవో ఆర్.విక్టర్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ సూపరింటెం డెంట్ ఇంజనీర్లు, కాకినాడ, పెద్దాపురం డివిజన్ల డీఎల్‌డిఓలు పాల్గొన్నారు.

హోప్ ఐలాండ్ ప్రజలకు సదుపాయాలకు చర్యలు

తాళ్ళరేవు మండలం, చిన్న బొడ్డు వెంకటయ్యపాలెం గ్రామ పరిధిలో ఉన్న హోప్ ఐలాండ్‌లో నివసిస్తున్న ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు పూర్తిస్థాయిలో విద్యా, వైద్య సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో ఉన్న హోప్ హైలాండ్‌లో నివసిస్తున్న ప్రజల జీవన స్థితిగతులు, అక్కడ ఉన్న వసతులు, ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించిన రెవెన్యూ, విద్యా, వైద్య, తాగునీరు, విద్యుత్, మత్స్య, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖల అధికారులతో కూడిన బృందం హోప్ ఐలాండ్‌ను సందర్శించి సమగ్ర నివేదికను సిద్ధం చేశారు. గురువారం కలెక్టర్ హోప్ ఐలాండ్ అభివృద్ధి, సంక్షేమానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. అక్కడి ప్రజలకు విద్యా, వైద్య, తాగునీరు ఇతర మౌలిక వసతుల కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.



కాకినాడ బాలభవన్ వద్ద ధర్నా చేస్తున్న ఎఐటియుసి నాయకులు

జిఓ1 రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెం1 రద్దు చేయాలని ఏఐటీ యూసీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ జిల్లా, కాకినాడలో ఏఐటీ యూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం బాల భవన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ జీవో నెంబర్ వన్ తక్షణమే రద్దు చేయకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ ఉద్యమాలు చేపడతామని ప్రసాద్ హెచ్చరించారు. అనంతరం జీవోలు ప్రతులను దహనం చేశారు. కార్యక్ర మంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సత్యనారాయణ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి కామిరెడ్డి బోడకొండ, బొబ్బిలి ఈశ్వరరావు, ప్రసాద్, చిన్నబాబు, బంగారు రాజేష్, వడ్డాది శ్రీనివాస్, కౌలు శీను, సింగంపల్లి రమణ, పిఎల్ రాజు, ఆర్‌టిసి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కాకినాడలో ఆనంద్ సినిమాస్ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ భానుగుడి జంక్షన్లో సురేష్ ప్రొడక్షన్స్ వారి ఆధ్వర్యంలో ఆనంద్ సినిమాస్ థియేటర్లను సురేష్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుబాటి సురేష్ బాబు ప్రారంభించారు. గురువారం ఉదయం స్క్రీన్ వన్, టూ సురేష్ బాబు, స్క్రీన్ త్రీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, స్క్రీన్ ఫోర్న్ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ద్వారంపూడి భాస్కర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో అతి చక్కని చూడ ముచ్చటైన నాలుగు స్క్రీన్లతో కూడిన ఆనంద్ సినిమాస్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఆనంద్‌లో ఉదయం బాలకష్ణ నటించిన వీర సింహారెడ్డి చిత్రంతో ప్రారంభించారు. కార్యక్రమంలో నగర ప్రముఖులు హాజరయ్యారు.






సిఐటియు క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న నాయకులు

సిఐటియు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాకినాడ

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2023 క్యాలెండర్ ను సిఐటియు జాతియ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే సత్తిరాజు మాట్లాడుతూ ఒక్కొక్క నెలకి ఒక్కొక్క సామాజిక అంశాన్ని ప్రతిబింబించేలా సిఐటియు క్యాలెండర్ ని రూపొందిచారన్నారు. ఈ క్యాలెండర్ ప్రచురణకు సహకరించి నటువంటి ప్రజానీకానికి, మేధావులకు, వ్యాపారస్తులకు కాకినాడ జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 2023 సంవ త్సరం కార్మిక, ఉద్యోగ, రైతాంగ సమస్యలపై పోరాటాల సంవత్సరంగా సిఐటియు గుర్తించిందని, అందుకు అనుగుణంగా ఏప్రిల్ ఐదో తారీఖున చలో పార్లమెంటు కార్య క్రమానికి వేలాదిగా ఢిల్లీ చేరుకుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, కాకినాడ నగర అధ్యక్ష, ఉపాధ్యక్షులు పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, సిఐటియు నాయ కులు షేకు పద్మ, నక్కెళ్ళ శ్రీను, ఆఫీస్ కార్యదర్శి టి.రాణి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నేను పెద్దగా చదువుకోపోయినా... మీకంటే... నా సలహాలనే పాటిస్తారయ్యా మా పెద్ద.. సారు..! తెలుసా..!!!

ఆదర్శనీయుడు వివేకానందుడు

ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

యువతకు వివేకానంద జీవితం యువతకు ఆదర్శప్రాయమని నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, శ్రీ రామకష్ణ సేవా సమితి కార్యదర్శి మహాలక్ష్మి యువతకు పిలుపునిచ్చారు. రాజా ట్యాంకు పార్కు ఆవరణలో శ్రీ రామకష్ణ సేవా సమితి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్, సెట్రాజ్, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామకష్ణ సేవా సమితి నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు కమిషనర్ రమేష్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సెట్రాజ్ అధికారి కే రామ్మూర్తి, సమితి సభ్యులు విశ్వనాథం, శర్మ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర ఎయిర్ టెక్నికల్ ఎన్‌సిసి ద్వారా కాకినాడలోని వివేకానంద పార్క్‌లో 50మంది ఎన్‌సిసి క్యాడెట్లు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమనికి మాస్టర్ వారెంట్ ఆఫీసర్ వైవి రావు, వారెంట్ ఆఫీసర్ బల్వాన్ సింగ్ పాల్గొన్నారు. **సామర్లకోట** రైల్వే స్టేషన్ సెంటర్లోని మదర్ థెరిస్సా వాలంటరీ ఆర్గనైజేషన్, సీనియర్ జర్నలిస్ట్ అడపా వెంకట రావు ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్ర మంలో సిఐ కె.దుర్గా ప్రసాద్, జి రాజు, కౌన్సిలర్లు పితాని కృష్ణ, పిట్టా సత్య నారాయణ, స్వయంవరపు వీరభద్రరావు, మాజీ కౌన్సిలర్ కాళ్ళ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. **కోటనందూరు** మండల పరిషత్ కార్యాలయంలో ఆధ్వర్యంలో స్వామి వివేకానందుడికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివేకానంద ట్రస్ట్ సభ్యులు దేవవరపు శ్రీను ఎంపిపి ఎల్ శ్రీనివాసుకు స్వామి వివేకానంద సూక్తులతో ఉన్న జ్ఞాపికను అందజేశారు. మండల కో ఆప్షన్ సభ్యులు జిగటాల కోట సత్తిబాబు, ఎస్ఆర్ పేట గ్రామ సర్పంచ్ ఆర్. జోగిరాజు, కోటనందూరు విద్యా కమిటీ చైర్మన్ ఉల్లూరు శ్రీను, దేవరపు శ్రీను పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** మండలం వేట్లపాలెంలో శ్రీ రామకృష్ణ ధాన్య మందిరం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు శోభాయాత్రను నిర్వహిం చారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలో విజేతలకు రామకృష్ణ సమితి స్వామి ప్రజ్ఞానాధానంద, ప్రత్తిపాడు మినర్వా విద్యా సంస్థల అధినేత డివిఎస్‌రాజు బహుమతులను పంపిణీ చేశారు. సమితి కార్యదర్శి నక్కా వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు. **కరప** జడ్‌పిఉన్నత పాఠశాలలో డాక్టర్ బొండా సూర్యరావు, మాజీ సర్పంచ్ తాతీలు, చిన్నారి వీరభద్రరావు, గరగ జెమీలు, శాఖ శ్రీనివాస్ యువత వివేకానంద విగ్రహానికి నివాళులర్పించారు.



కాకినాడ వివేకానంద పార్కులో నివాళులర్పిస్తున్న కమిషనర్ రమేష్, యువజన సంఘాల ప్రతినిధులు

59 పరిపాలనా భవనాల నిర్మాణం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలంలో అన్ని గ్రామాలకు అందుబాటులో ఉండే విధంగా పరిపాలనా సౌలభ్యంలోగా భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయిలు వెచ్చించి 59 భవనాలను, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నట్లు ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని సేవలు ఒకేచోట అందుబాటులో ఉంచే విధంగా సచివాలయం వ్యవస్థను అమలు చేస్తున్నట్టు చెప్పారు. దానిలో భాగంగానే మండలానికి మంజూరైన 59 భవనాలకు ఇప్పటికే 12 భవనాలు పూర్తయి ప్రారంభాలు చేసుకోగా, మరో 10 భవనాలు మరో పది రోజుల్లో ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మిగిలిన భవనాలు విషయంలో కాంట్రాక్టర్ల సమస్యల వలన కొంత జాప్యం ఉన్నా వాటిని పూర్తిగా చేయనున్నట్లు ఆయన చెప్పారు. కాపవరం గ్రామంలో నిర్మించిన వంతెన పనులు పూర్తి కాగా దానికి ప్రారంభోత్సవంతో ప్రమేయం లేకుండా,ప్రజల ఇబ్బందులు తీర్చడమే లక్ష్యంగా వాడుకలోకి తెచ్చినట్లు ఎంపిపి సత్తిబాబు చెప్పారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. సమావేశంలో ఎంపీడిఒ డి.శ్రీ లలిత, ఎఒ విప్పర్తి వీర సాయి బాబు పాల్గొన్నారు.

ఉపాధి పనులు నాణ్యంగా చేపట్టాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఎటువంటి ఆడిట్ అభ్యంతరాలకు తావులేకుండా ఉపాధి హమీ పనులు అత్యంత నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ అడపా వెంకటలక్ష్మి ఆదేశించారు. అచ్చంపేటలో జరుగుతున్న ఉపాధి హమీ పనుల రికార్డులను, మస్తరులను పరిశీలించి పనులు నాణ్యంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. పిడి వెంట మండల ఉపాధిహమీ ఎపిఒ ప్రభాకరరావు, ఫీల్డు అసిస్టెంట్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సిఐడి వలలో 'పచ్చ ముఠా'

- జమ్మలమడక నాగమణి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకున్న చంద్రబాబు నేడు నీతీ కబుర్లు చెబుతుండడం సరికాదని రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు నారాయణ విద్యా సంస్థల అధినేత ఇండ్లు, కార్యాలయాలపై సిఐడి దాడుల నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడారు. సిఐడి దాడులల్లో పచ్చ బ్యాచ్ అవినీతి అక్రమాలు బయటపడుతున్నాయన్నారు. చంద్రబాబు బంధువులు, పచ్చ బ్యాచ్ కలిసి అతిపెద్ద కుంభకోణానికి పాల్పడ్డారన్నారు. అమరావతి భూముల వ్యవహారంలో టీడీపీ పెద్దల గుప్పిట్లో బడుగులకు చెందిన అసైన్డ్ భూములు దాదాపు 932 ఎకరాలు చంద్రబాబు బృందం పేర ఉన్నాయని ఆరోపించారు. రాజధాని అమరావతి ప్రాంతంలో 2014 నాటికి ఎస్సీ, బీసీ రైతుల పేరిట ఉన్న అసైన్డ్ భూములు గత సర్కారు హయాంలో ఇతరుల పేరుతో సీఆర్‌డీఏ రికార్డుల్లో నమోదు చేసుకుని భారీ కుంభకోణానికి పాల్పడ్డారనీ, రాజధాని నిర్మాణం తరువాత అమరావతిలో ఎకరా మార్కెట్ విలువ కనీసం రూ.4 కోట్లకు చేరుతుందని నాడు ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబే ప్రకటించిన సంగతి గుర్తు చేశారు. టీడీపీ పెద్దలు హస్తగతం చేసుకున్న 932.72 ఎకరాల అసైన్డ్ భూముల మార్కెట్ విలువ రూ.3,730.88 కోట్లకు పైమాటేనని ఆరోపించారు. చంద్రబాబు, తన బ్యాచ్ పాపం పండే రోజు త్వరలోనే ఉందని జమ్మలమడక స్పష్టం చేశారు.

ఘనంగా 'శ్రీ సూర్య' కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం నీలాద్రి పేట గ్రామ శివారు పరిణయ ఫంక్షన్ హాల్ శ్రీ సూర్య జూనియర్‌కళాశాల 8 వ వార్షిక స్పార్క్-23 వేడుకలు నిర్వహించారు. కరెస్పాండెంట్ పోకల జగదీశ్, అధ్యాపక బృందం ఆధ్వ ర్యంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని కరెస్పాండంట్ జగదీష్ ఆకాక్షించారు.

హౌసింగ్ ఎఇకి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి -ఏలేశ్వరం

ఏలేశ్వరం గృహ నిర్మాణ శాఖ ఏఈ సువర్ణరాజ్‌కు ఏలూరు గహ నిర్మాణ శాఖ డీఈగా పదోన్నతిపై నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సువర్ణరాజ్‌ను గృహనిర్మాణ కార్యాలయంలో ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ కె శ్రీనివాసరావు సన్మానించారు. ఈ సందర్భంగా డీఈ ఆర్ వేణు గోపాలరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఎం.సుబ్బారావు, కె.ఆనంద్‌కుమార్, పి.రత్న రాజు, కంప్యూటర్ ఆపరేటర్ బి.ప్రసాద్ సువర్ణరాజ్‌కు అభినందనలు తెలియజేశారు.

అంబానీ, ఆదానీల ఎస్టేట్‌గా దేశం

- ఎంఎల్‌సి ఐ. వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - పెద్దాపురం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

75 సంవత్సరాల స్వతంత్ర భారతం సాధించిన సంపదను,ప్రభుత్వ రంగ సంస్థలను,వనరులను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ దేశాన్ని అంబానీ, ఆదానీల ఎస్టేట్‌గా ప్రభుత్వాలు మార్చి వేస్తున్నాయని ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఐ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడుల పార్లమెంటు సభ్యులు కేంద్రంలో ఈ అమ్మకాలకు వంత పాడుతున్నారన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పినట్లు ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం కాదని పోలీసు ప్రభు త్వమన్నారు. సిపిఎస్ రద్దు చేస్తానన్న మాట గాలికి వదిలేశారన్నారు. ఉద్యోగులు, కార్మికులు తమ హక్కులసాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేయకుండా ప్రభుత్వం నిర్బంధాన్ని ఎక్కుపెట్టిందన్నారు.రైతే రాజని కబుర్లు చెప్పే ప్రభుత్వం కల్లాల్లోనే ధాన్యం కొంటామని, సంచులు ఇస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు. శాసనమండలిలో ఒక్క రోజు కూడా ముఖ్యమంత్రి పాల్గొనలేదన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయటం లేదన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పదోన్నతులను కూడా భర్తీ చేయటం లేదన్నారు. విద్యారంగంలో చేసే మార్పులు కూడా ప్రజాస్వామ్య బద్ధంగా చర్చించి చేయటం లేదన్నారు. నాలుగేళ్ల కాలంలో ఒక్క డిఎస్‌సి కూడా తీయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. ఏకో పాధ్యాయ పాఠశాలలతో నాణ్యమైన విద్యను ఎలా అందిస్తారో చెప్పాల న్నారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి,ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ గిరిధర్ గోపాలకృష్ణ, సూరిబాబు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

ప్రజాశక్తి - కోటనందూరు

: ఖరీఫ్ వరి పంటల సాగు చేస్తున్న రైతులు వద్ద నుండి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులకు పెద్దాపురం ఆర్‌డిఒ సీతారామారావు ఆదేశాలను జారీ చేశారు. గురువారం కోటనందూరు తహశీల్దార్ కార్యాల యంలో అధికారులతోనూ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రైతు భరోసా సిబ్బంది, మిల్లర్లు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. తడిసిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని, గ్రేడింగ్ చేయడం విషయంలో నిబంధన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ కిరణకుమార్, వ్యవసాయశాఖ అధికారి కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతి అందుకుంటున్న టైసన్

వెయిట్ లిఫ్టింగ్‌లో హెచ్‌సి టైసన్ ప్రతిభ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి పోలీస్ స్టేషన్లో విధిని నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గుబ్బల శ్రీనివాసమూర్తి (టైసన్) అమలాపురంలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వెయిట్ లిఫ్టింగ్‌లో రెండవ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గండేపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గణేష్ కుమార్, సిబ్బంది ఆయనను అభినందించారు.



వాటర్ టన్‌లు పంపిణీ చేస్తున్న మట్టే సోదరులు

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం వాలు తిమ్మాపురంలో లలిత ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రముఖ పారిశ్రామికవేత్తలు మట్టే ప్రసాద్ బాబు, మట్టే శ్రీనివాస్‌లు గురువారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సైనం బుల్లెమ్మ అధ్యక్షతన జరిగిన సభలో మట్టే సోదరులు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ స్వచ్ఛమైన మంచి నీటిని అందించాలని ఉద్దేశంతో ఈ ప్లాంట్ నిర్మించామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నివసిస్తున్న కుటుంబాల వారందరికీ 600 వాటర్ క్యాన్లు మట్టే బ్రదర్స్ పంపిణీ చేశారు. అనంతరం సైనం సాల్మన్ రాజు ఆధ్వర్యంలో వారిని ఉచిత రీతిన సన్మానించారు.

మాజీ సైనిక అధికారికి సన్మానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలో నిరంతరం క్రీడాభివృద్ధికి తోడ్పడుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న మాజీ సైనికాధికారి కుంచే తాతారావును .గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు సాలువాలు, పూలమాలలతో సన్మానించారు. తిరుపతి సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి, దివిలి మాజీ సర్పంచ్ కొత్తుం వెంకట శ్రీనివాసరావు, కిర్లంపూడి మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, చదలాడ మాజీ ఎంపీటీసీ కాశి బాబు,సిరివాడ మాజీ సర్పంచ్ బూరాడ అప్పారావు, చౌదరి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, పాల్గొన్నారు.

గండ్రేడులో రైతులకు డివిడెండ్ల పంపిణీ

ప్రజాశక్తి - పెదపూడి:

గండ్రేడులో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో డివిడెండ్లు పంపిణీ, రచ్చబండ కార్యక్రమాలను ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఈ సొసైటీలో సుమారు 1543 మంది రైతులకు వారి షేర్ ధనంపై రూ.11.20 లక్షలు డివిడెండ్లు పంపిణీ చేశారు. అలాగే సొసైటీ సీజీఎఫ్ నిధులు రూ. 1.50లక్షలతో నిర్మించిన రచ్చబండను ఎమ్మెల్యే ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ యార్లగడ్డ అమ్మన్న చౌదరి, ఎంపీపీ కేతా తులసి, సర్పంచ్ కుడిపూడి మాధవీలత శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

కుక్కలు పట్టేందుకు చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల పరిధిలోని కాండ్రకోట గ్రామంలో కుక్కలబెడద తీవ్రంగా ఉండటమే కాకుండా కోళ్ళ, పశువులు మనుషులపై దాడులకు పాల్పడు తున్నందున ఆ గ్రామంలో పంచాయతీ అధికారులు కుక్కల నిర్మూలనకు చర్యలు ప్రారంభించారు.గురువారం ప్రజాశక్తిలో ప్రచురితమైన 'వీధి కుక్కల దాడిలో కోళ్లు మత్యువాత' వార్తకు స్పందించిన జిల్లా పంచాయతీ అధికా రులు వెంటనే ఆ గ్రామంలో కుక్కలను పట్టించాలని పెద్దాపురం ఇన్‌చార్జ్ మండల విస్తరణ అధికారిని ఆదేశించారు.దీనిపై ఇన్‌చార్జ్ మండల విస్తరణా ధికారి సత్యనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి వెళ్లిన వెంటనే కాండ్రకోటలో కుక్కలను పట్టుకునే కార్యక్రమం చేపడతామని తెలిపారు.

గృహ నిర్మాణాల వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ళు పథకంలో కొమరగిరి లేఅవుట్‌లో చేపట్టిన గృహనిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో గృహనిర్మాణ ప్రగతిపై గురువారం సాయంత్రం హౌసింగ్ ఏఈలు, కాంట్రాక్టర్లు, సంబంధిత విభాగాలతో సమీక్షించారు.

ప్రిన్సిపల్‌గా ప్రయాగమూర్తి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ప్రగడ ప్రయాగమూర్తి నియమితులయ్యారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకట్రావు స్వచ్ఛంద పదవీ విరమణతో ప్రస్తుత బోటనీ అధ్యాపకుడు ప్రయాగమూర్తిని ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

గణతంత్ర వేడుకల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి అధికారులతో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బాలయోగి స్టేడియం నందు జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేపట్ట వలసిన ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను గతంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మాదిరిగా విజయవంతంగా నిర్వహించడానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లాస్థాయి అధికారులు ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విధినిర్వహణ లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులను సత్కరించేందుకు శాఖల వారీగా నిర్ధేశిత నమూనాలో ప్రతిపాదన లను ఈ నెల 20వ తేదీ లోపున సమర్పించాలని తెలిపారు. అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలని డిఆర్ఒ జిల్లా స్థాయి అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి కె. లతామాధురి, ఆర్‌డిఒ వసంత రాయుడు, డిఎఒ కృష్ణకుమారి, సిపిఒ వెంకటేశ్వర్లు, ఇ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.నాగేశ్వరరావు, ఉద్యాన అధికారి ఎన్.మల్లికార్జునరావు, డిసిహెచ్ ఎస్.పద్మశ్రీ రాణి, వివిధ శాఖల జిల్లా సాయి అధికారులు పాల్గొన్నారు.

మూలస్థానంలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మూలస్థానంలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు పిలుపు మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురువారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు గానుగుల చిన్న, పార్టీ నేతలు ఈదల సత్తిబాబు, మానుపాటి శ్రీను, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-మండపేట



మరమ్మతులు చేస్తున్న దృశ్యం

మండపేట బైపాస్ రోడ్డుకు కొంతకాలంగా అభివృద్ధికి నోచుకోక పోవడంతో పాడైపోయి గోతుల మయం మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పందించారు ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. సుమారు రెండు కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డును రూ.49 లక్షలతో మరమ్మతులు చేస్తున్నామని జెఇ సూర్యనారాయణ గురువారం తెలిపారు.

గంజాయి స్వాధీనం.. వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం పెద్దవంతెన సమీపంలో ఆరుకేజీల గంజాయితో శ్రీనివాసరావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ముమ్మిడివరం ఎస్ఐ సురేష్ బాబు గురువారం తెలిపారు. ముగ్గురు వ్యక్తుల పర్యారయ్యారని, వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తెల్ల దోమ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-అయినవిల్లి

శానిపల్లిలంక గ్రామంలో ఉద్యాన అధికారి యం.బబిత అధ్యక్షతన ఉద్యాన శాఖ, ఆత్మా సౌజన్యంతో కొబ్బరిని ఆశించే రూగోస్ తెల్ల దోమ నివారణ చర్యలపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆత్మ ప్రాజెక్ట్ అధికారి జ్యోతిర్మయి మాట్లాడుతూ కొబ్బరిలో నిరంతరం నష్టం కల్గిస్తున్న రూగోస్ తెల్ల దోమకు రైతులు నిరంతరం నివారణా చర్యలు చేపట్టాలని కోరారు. నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పంబల గోపి కుమారి, డిఆర్‌సి ఎఒ మనోహర్, ఉద్యాన సహాయకులు శ్రీను బాబు, ప్రసాద్, సుధాకర్, సత్య ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.